క్లుప్తంగా

మరిడిమాంబ అమ్మవారికి పూజలు



మరిడిమాంబ అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు లంకెల పాలెం గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారికి పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పండగ సందర్భంగా పాల్గొన్న అదీప్‌రాజు అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుందరపు అప్పారావు, యలమర్తి వెంకట రావు, శేఖర్ రెడ్డి, కర్రి నరసింగరావు, సుంద రపు శ్రీనివాస్, కాతా నూకేష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి



విద్యార్థులకు శ్లోకాల పుస్తకాలు అందజేస్తున్న సూర్యనారాయణరాజు

సింహాచలం: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ రీడర్స్ ఫోరం కమిటీ అధ్యక్షుడు బి.బి.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. పుస్తకపఠనం అలవర్చుకో వడం ద్వారా జీవితాన్ని ఉన్నతంగా మలుచుకో వచ్చన్నారు. అడవివరం గ్రంథాలయంలో ఆది వారం వేసవి విజ్ఞాన శిబిరం ఘనంగా జరిగిం ది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయో ధుల జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులతో చదివించారు. ధ్యానం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో కార్మిక నాయ కుడు సీహెచ్ సూర్యనారాయణ రాజు, గ్రంథా లయాధికారి ఎన్.వి.నరసింహం, ఉద్యోగి ఎల్లమ్మ, పాఠకులు ఏవీఎస్ భానుమూర్తి, కె.రా మకృష్ణ పాల్గొన్నారు.

255 మందికి వైద్య సేవలు



రోగులను పరీక్షిస్తున్న వైద్య నిపుణులు

పరవాడ: స్థానిక ఏడీఎస్ పాఠశాల యాజ మాన్యం ఆధ్వర్యంలో వాడచీపురుపల్లిలో ఆది వారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న 255 మంది రోగులకు వైద్య సేవలు అందిం చారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పెందుర్తి నియోజకవర్గ ప్రతినిధి కూండ్రపు కృష్ణం నాయుడు, సంఘ ప్రతినిధులు కూండ్రపు ఉమ, పాఠశాల యాజమాన్యం, వైద్య నిపు ణులు పాల్గొన్నారు.

అణగదొక్కే ప్రయత్నం మానుకోవాలి



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కును అణగదొక్కే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనక తప్పదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయ కులు హెచ్చరించారు. ఈ మేరకు కూర్మన్న పాలెం కూడలి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 843వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో పలు విభా గాల కార్మికులు పాల్గొని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో విశాఖ ఉక్కు ప్రైవేటీక రణ అంశాన్ని కేంద్రం ఉపసంహరించుకున్నట్లు ప్రకటన చేయాలని, లేని పక్షంలో తమ ఆం దోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్లాం ట్‌లో పూర్తిస్థాయి ఉత్పత్తి అమలు కావడానికి ముడిసరుకుల నిల్వలు పెంచాలని, కార్మిక వర్గా నికి నూతన వేతన సవరణ ప్రకారం జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సం ఘాలు, ఇతర కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు, భక్తులు



అప్పన్న కల్యాణ ఉత్సవమూర్తులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి 8గంటల వరకు స్వర్ణపుష్పార్చ నఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదే విలను అలంకరించి కల్యాణ మండపంలోని వేది కపై అధిష్ఠంపజేశారు. 108 స్వర్ణసంపెంగ పుష్పా లతో స్వామికి అష్టోత్తర శతనామావళి అనంతరం విశేషంగా హారతులు ఇచ్చారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, దేవస్థానం ఏఈవో రమణమూర్తి పూజలో పాల్గొన్నారు. అర్చ కుడు రఘునాథ్ తదితరులు పూజని నిర్వహిం చారు. ఏఈవో ఇజిరోతు శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వైభవంగా నిత్యకల్యాణం

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్స వమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవి లను అధిష్ఠంపజేసి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసా దం, శేషవస్త్రాలు అందజేశారు.

విశేషంగా వెంకన్నకు జ్యేష్ఠాభిషేకం



వెంకన్నకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: జ్యేష్ఠ పౌర్ణమి పురస్కరించుకుని వెంకటాద్రిపై వెంకటేశ్వరస్వామికి జ్యేష్ఠాభి షేకం ఘనంగా నిర్వహించారు. 1008 నారికేళ జలాలతో స్వామికి అభిషేకం చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకుడు రామానుజమ్ తదితరులు పూజలు నిర్వహించారు.

పైడితల్లమ్మ పండగ చాటింపు



చాటింపు వేస్తున్న సేవకుడు

సింహాచలం: అడవివరం గ్రామదేవత, శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి సోదరి పైడితల్లి అమ్మవారి పండగ ఈనెల 13న నిర్వహించను న్నారు. గ్రామ సంప్రదాయం ప్రకారం ఆదివారం సాయం త్రం చాటింపు వేశారు.

ఘనంగా సత్తెమ్మతల్లి వార్షిక జాతర



సత్తెమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న శ్రీనుబాబు తదితరులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి సోదరి, అడవివరం గ్రామ పొలిమేర దేవత సత్తెమ్మతల్లి వార్షిక జాతర ఆదివారం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున అమ్మవారిని అర్చ కులు సుప్రభాతసేవతో మేల్కొలిపి ఆరాధన నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. అడవివరం, శ్రీనివాసనగర్, ప్రహ్లాదపురం, సింహపురికాలనీ,బాలాజీనగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి పసు పుకుంకుమలు, చీరలు సమర్పించారు. ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు, వ్యవస్థాపక అధ్యక్షుడు పి. వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. అమ్మవారిని ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు దం పతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పి.వెంకటరావు, కార్యదర్శి బలి రెడ్డి శ్రీనివాస్, గంట్ల కిరణ్, సతివాడ శంక రరావు, శిడగం తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

తీరంలో పర్యాటకుల సందడి



తిక్కవానిపాలెం తీరంలో సందర్శకులు

పరవాడ: తిక్కవానిపాలెం తీరం ఆదివారం పర్యా టకులతో సందడిగా మారింది. వారం రోజుల నుంచి ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరవుతున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన సందర్శ కులు ఆదివారం ఉదయం తిక్కవానిపాలెం సముద్ర తీర ప్రాంతాల్లో సేదతీరడానికి తరలివ చ్చారు. తీరంలోని ఎన్టీపీసీ జెట్టీ దిగువన వీస్తున్న చల్లని గాలులను ఆస్వాదిస్తూ ఆట పాటలతో సర దగా గడిపారు. సాయం సంధ్యా సమయంలో తీరంలో జలకాలాటలతో సందడి చేశారు. ముత్యాలమ్మపాలెం తీరంలో మౌలిక సదుపా యాలు లేక సందర్శకుల తాకిడి తగ్గుతోంది. అధికారులు స్పందించి ఎంతో ప్రాముఖ్యత కలిగిన ముత్యాలమ్మపాలెం తీరంలో సందర్శకులకు అవ సరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా.. గత నెల 24న అరుణ్‌జ్యోతి నగర్‌కు చెందిన ప్రసాద్ స్కూటీపై కంచరపాలెం నుంచి జ్ఞానాపురం వైపు వెళ్తుండగా అక్కడి ఆర్చి వద్దకు వచ్చేసరికి చావులమదం నుంచి కంచర పాలెం వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ప్రసాద్‌కు గాయాలవడంతో అతడిని కేజీహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. శనివారం రాత్రి ప్రసాద్ తల్లి ఫిర్యాదు మేరకు సీఐ ఎస్.విజయ్‌కుమార్ నేతృ త్వంలో హెడ్ కానిస్టేబుల్ రెడ్డి రామారావు కేసు దర్యాప్తు చేపట్టారు.

➡ కంచరపాలెం పరిధిలో ఓ మహిళకు గాయా లైన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాలిలా.. సరోజిని అనే మహిళ శనివారం మురళీ నగర్ వర్మా కాంప్లెక్స్ జంక్షన్ మీదుగా మాధవ ధార వెళ్తున్న క్రమంలో ఆర్‌సీఎం చర్చి వద్దకు వచ్చేసరికి అదే దారిలో స్కూటీపై వ్యక్తి వేగంగా వచ్చి ఢీకొనడంతో ఆమె కిందపడిపోయారు. ఎడమకాలికి, చేతికి గాయాలయ్యాయి. దీంతో శని వారం రాత్రి ఐదవ పట్టణ పోలీసులకు సరోజిని ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్.విజయ్‌కుమార్ నేతృ త్వంలో హెడ్ కానిస్టేబుల్ బి.సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉక్కు ఉద్యోగులకు వేతన ఒప్పందం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దొమ్మేటి అప్పారావు

పెదగంట్యాడ: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు తక్షణం వేతన ఒప్పందం చేయాలని స్టీల్ హెచ్‌ఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు దొమ్మేటి అప్పారావు అన్నారు. ఈ నెల 3,4 తేదీల్లో మహారాష్ట్రలోని ఎన్ యూఎస్ఐ ఆడిటోరియంలో స్టీల్ మెటల్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హెచ్‌ఎంఎస్ ఇండస్ట్రియల్ ఆల్ గ్లోబెల్ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఆల్ సెయిల్ యూనిట్లలో వేతన ఒప్పందం చేశారని, ఆర్ఐఎన్ఎల్‌లో ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అలాగే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకర ణను ఆపాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని కోరారు. కాం ట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. షీలానగర్ వద్ద ఈఎస్ఐ ఆస్పత్రిని నిర్మించాలన్నారు. నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాల కల్పించాలని, ఐరన్, ఓర్, కోల్ మైన్స్‌తో పాటు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక నిధి ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎస్ ఎంఈఎఫ్ఐ అధ్యక్షుడు ఎస్.త్యాగి, ప్రధాన కార్య దర్శి ఎన్‌జేసీఎస్ మెంబర్ వాడాకర్, రాజేంద్రసిం గ్, శశిధర్ నాయక్, హెచ్ఎస్ మిశ్రా, డాక్టర్ శెట్టి శుశాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

అంబికాబాగ్ రామాలయంలో వైభవంగా శ్రీపుష్పయాగం



విశేష అలంకరణలో సీతారామచంద్రస్వామి

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి దత్తత దేవాలయం అంబికాబాగ్ సీతారామచంద్రస్వామి ఆలయంలో గత నెల 30 నుంచి నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్స వాలు ఆదివారంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగం గా చివరి రోజున సాయంత్రం 6 గంటలకు స్వామికి ద్వాదశ ప్రదక్షిణలు, సర్వలోప ప్రాయశ్చితం నిర్వహించారు. అనంతరం శ్రీపుష్పయాగం, పవళింపు సేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ధర్మకర్తలు సత్యరూపవాణి, ఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఏఈవో కె. తిరుమలేశ్వ రరావు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా భీమ్‌సేన యువ సమ్మేళనం



యువ సమ్మేళనంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర జిల్లాల కార్యవర్గ సభ్యులు

సీతంపేట: భీమ్‌సేన ఉత్తరాంధ్ర యువ సమ్మేళనం రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో ఆది వారం ఘనంగా జరిగింది. భీమ్‌సేన వ్యవస్థాపకుడు రవిసిద్దార్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ఉత్తరాంధ్రలోని ఏడు జిల్లాల భీమ్ సేన కార్యవర్గ సభ్యులు 500 మంది హాజరయ్యారు. ముఖ్య అతిథి ఏడీసీపీ క్రైమ్స్(విశాఖపట్నం) డి.గంగాధరమ్ మాట్లా డుతూ పల్లెల్లో చదువుకు ప్రాధాన్యమివ్వాలని, గ్రామాలు విడిచి విశ్వవి ద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించాలన్నారు. డీఎస్పీ కాళి దాస్ మాట్లాడుతూ యువత కోసం భీమ్‌సేన సంస్థను స్థాపించి రవి సిద్దార్థ ఎంతో శ్రమిస్తున్నారని, ఆయనకు అందరూ సంహకారం అందించాలని కోరారు. సామా జిక ఉద్యమకారుడు కొరివి విజయకుమార్ మాట్లా డుతూ భీమ్‌సేన ఉత్తరాంధ్రలో క్షేత్ర స్థాయిలో పనిచే స్తోందన్నారు. కార్యక్రమంలో మన్యం, శ్రీకాకుళం, విజ యనగరం, అనకాపల్లి, పాడేరు, విశాఖపట్నం జిల్లాల భీమ్ సేన ప్రతినిధులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ వెంకన్న ఆలయంలో గిరి ప్రదక్షిణ

ఉక్కునగరం: సెక్టార్-1 వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గిరి ప్రద క్షిణ జరిగింది. పౌర్ణమి సందర్భంగా ఉదయం ఆరు గంటలకు ఏర్పాటు చేసిన గిరి ప్రదక్షిణ ఆద్యంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయ అర్చకులు భావనారాయణ స్వామి, ఉదయ కృష్ణమాచార్యులు నేతృ త్వంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అంతకు ముందు వేకువజామున వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

• ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సింహాచలం: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నామని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ చెప్పారు. అర్హులైనవారంద రికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. జీవీఎంసీ 93వవార్డు 492 సచివాలయం పరిధిలోని ప్రహ్లాదపు రంలో ఆదివారం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ గడప గడ పకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సం క్షేమ పథకాలు అందకపోతే అవి ఏవిధంగా అందిం చాలో సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్ర మంలో 93వవార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు దాసరి సత్తిబాబు, 94వ వార్డు అధ్యక్షుడు ఆదిరెడ్డి మురళి, నాయకులు బండి సత్తిబాబు, సూరిబాబు, వినోద్, వర్మ, శ్రీకాంత్, హర్ష, హరి, ఏపీడీ శ్రీరామ్, ఏఈలు కుమార్, వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బం ది పాల్గొన్నారు.

దేవస్థాన ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచాలని వినతి



ఆలయంలో చంద్రశేఖర్‌రెడ్డిని కలిసిన ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య నాయకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని ఆది వారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వ్యవహారాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సలహాదారు చంద్రశే ఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తం భాన్ని ఆలింగనం చేసుకుని బేడా మండపంలో ప్రద క్షిణ చేశారు. ఆయన పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని ఏఈవో శ్రీనివాస రావు అందజేశారు. కాగా రాష్ట్ర ప్రధాన దేవాల యాల ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు హరి చంద్రశేఖర్‌రెడ్డిని కలిశారు. దేవస్థానాల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈవిషయంపై స్పందిం చిన చంద్రశేఖరరెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్‌రెడ్డిని కలిసిన వారిలో ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య ఉపాధ్యక్షుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, సభ్యుడు లంక సూరిబాబు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం



సబ్బవరం శాఖా గ్రంథాలయంలో క్యారమ్స్ ఆడుతున్న విద్యార్థులు

సబ్బవరం: సబ్బవరం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతోంది. శిబి రంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు పుస్తక పఠనం,కథలు రాయడం,నీతి కథలు చెప్పడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వి. శిరీష మాట్లాడుతూ నీతి కథలు చెప్పడం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి శిబిరం ముగింపు రోజున బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహిం చారు. కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు కొవ్వొత్తుల నివాళి



అక్కయ్యపాలెంలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సమయం హేమంత్‌కుమార్, విద్యార్థులు

సీతంపేట: ఏపీ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఆది వారం అక్కయ్యపాలెం కూడలిలో ఒడిశా రైలు ప్రమాదం ఘటనలో మృతులకు కొవ్వొత్తులతో నివా ళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్య క్షుడు సమయం హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన రాష్ట్ర ప్రజలకు కేంద్ర సహాయ నిధితోపాటు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భారీ గాయాలు, అవయవాలు కోల్పోయిన వారి కుటుంబాలను జీవితాంతం ఆదుకు నేలా కుటుంబ సభ్యులకు రైల్వేలో ఉద్యోగం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో జాతీయ మానవ హక్కుల న్యాయవాది పలకా శ్రీరామమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

దశ మహావిద్యలపై అనుగ్రహ భాషణం



అనుగ్రహ భాషణం చేస్తున్న సిద్ధేశ్వరానంద మహాస్వామి



హాజరైన భక్తులు

సీతంపేట: లలితానగర్ లలితా పీఠంలో శ్రీ దశ మహావిద్యలపై అనుగ్రహ భాషణ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కుర్తాళం శంకరాచార్యులు, లలితా పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి తొలి రోజు దశ విద్యలో దేవతైన లలితాదేవి గురించి అనుగ్రణ భాషణం చేశారు. లలితాదేవి విశిష్ట తను, వైభవాన్ని వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి ప్రవచనాలు శ్రద్ధగా విన్నారు. ఈ నెల 8 వరకు ప్రతి రోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి స్వామి వారి అనుగ్రహ భాషణం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని లలితా పీఠం మేనేజర్ మన్నవ కృష్ణ సేన్ కోరారు. శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతి స్వామిని పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి మండపం ప్రారంభం



మండప ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి తదితరులు

గాజువాక : పాత కణితి గ్రామంలోని శివా లయంలో శ్రీని చారిట బుల్ ట్రస్టు నిర్వా హకులు నూతనంగా నిర్మించిన అన్నపూ ర్ణాదేవి మండపాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆది వారం ప్రారంభిం చారు. 87వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయం చుట్టూ ప్రతిష్ఠించిన 108 నందీశ్వరులకు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణాదేవిని, నందీశ్వరులను ఎమ్మెల్యే సహా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్య దర్శి తిప్పల దేవన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, లేళ్ల కోటేశ్వరరావు, స్థానిక నాయకులు నడింపల్లి విజయరామరాజు, కోమటి రమాదేవి, బలిరెడ్డి నాగే శ్వరరావు, వడ్లపూడి ఈశ్వరరావు, కోనేటి పారిపల్లి, జెర్రిపోతుల ఈశ్వర రావు, మోదినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ బొమ్ము మల్లికార్జున రెడ్డి యొక్క డాక్యుమెంట్లు పోయినవి. లోక్ అదాలత్, విశాఖపట్నం వారి LSA No. 668/2014, O.S.No. 1441/2014, 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి తేది: 02-09-2014 పారుపూడి వెంకట రమణ గారితో ఒప్పందం పడిన మీదట ఇచ్చిన అవార్డు ఉత్తర్వుల ద్వారా, మధురవాడ గ్రామంలోని సర్వే నెం. 294/2 లోని ఎ4-04 సెంట్లు భూమి, ప్రభుత్వం వారి ఇటీవల సాదాబైనామా కింద కల్పించిన అవకాశము ప్రకారము పరవాడ గ్రామం, మార్కెట్ సెంటర్‌లోని మీ-సేవా కేంద్రంలో తేది: 01-06-2023న సాయంత్రం గం॥ 18:45 నిమిషాలకు విచారించి ద్విచక్రవాహనం మీద దేశపాత్రునిపాలెంలోని నా క్లయింటు స్థిర నివాసానికి తిరిగి వస్తుండగా (1) మా క్లయింటు తండ్రిగారైన చలమా రెడ్డి పేరున ఒరిజినల్ పట్టాదారు శీలా పెద్ద సూర్యనారాయణ 1968లో అమలుపరచిన అగ్రిమెంటు, (2) శీలా పెద్ద సూర్యనారాయణ మరియు పారుపూడి వెంకట రమణ ఇరువురు కలిసి 1988లో జాయింటుగా నా క్లయింటు తండ్రి పేరున అమలుపరచిన సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంటు మరియు (3) నా క్లయింటు తండ్రి మరణానంతరం పై రెండు డాక్యుమెంట్లను రద్దుపరుస్తూ తేది: 19-10-2006న నా క్లయింటు పేరు మీద రిజిష్టర్డు డాక్యుమెంటు నెం. 597/2001 ద్వారా హక్కు పొందిన పారుపూడి వెంకట రమణ నా క్లయింటుకు దఖలుపర్చిన డాక్యుమెంటు పై మూడు ఒరిజినల్ డాక్యుమెంట్లతో పాటుగా నా క్లయింటు ఆధార్ కార్డు మరియు పైన చెప్పిన తేది: 02-09-2014 ఆర్డరు కాపీ, జిరాక్స్ కాపీ అన్నీ కలిపి ఉంచిన కవరుతోపాటు పోయినవి. ఎవరికైనా దొరికినచో నా క్లయింటు అడ్రస్సుకి, నా క్లయింటు మొబైల్ నంబరుకు తెలియచేసిన, నా క్లయింటు స్వయంగా మీ వద్దకు వచ్చి తీసుకొనగలరు.

N.RAVI SEKHAR, Advocate
D.No. 25-5-82, Prasad Gardens, Bowdara Road,
Visakhapatnam. Cell: 7331128234